శ్రీ రాఘవేంద్ర

# శంకరాలు





హాస్యబ్రహ్మ
శంకరనారాయణ

**2016**

శంకరాలు
Sankaraalu

**హాస్యబ్రహ్మ శంకరనారాయణ**
Hasyabrahma Sankaranarayana
Ph.no. 8500333227

© With Publishers

Publishers :
S.R. BOOK LINKS
Danaiah St., Machavaram,
Vijayawada - 4
Ph : 0866 - 2436959, 94919 62759

దేవుడికోసం
క్యూలో ఎందుకు నిలుచున్నావు?
నీకోసం
ముక్కోటి దేవతలు
క్యూలో ఉన్నారు.

---

మస్తకాలకు సాధ్యంకానిది
పుస్తకాలకు మాత్రమే సాధ్యమవుతుంది
అదే 'బైండింగ్'.

---

గుడ్డుకు మించిన పౌష్టికాహారంలేదు.
గుడ్డు మార్నింగ్
గుడ్డు ఆఫ్టర్‌నూన్
గుడ్డు నైట్.

---

తినాలనుకుంటే
తేలిగ్గా దొరకేవి తిట్లు.

---

విల్లు ఎక్కుపెట్టడం
ఒకప్పుడు వీరుడికి పరీక్ష.
బిల్లు ఎక్కుపెట్టడం
ఇప్పటి వీరుడికి పరీక్ష.

అన్ని దానాల్లోకి మిన్న గర్భాదానం.

---

హత్యచేసే చెయ్యి భయం 'కరం'.

---

ఊర్మిళకు మించిన భార్య
కుంభకర్ణుడికి మించిన భర్త
భువిలో దొరకరు.
వాళ్ల జీవిత భాగస్వాముల్ని
ఏ మాత్రం ఇబ్బంది పెట్టలేదుగా.

---

కుడి ఎడమైతే
పొరపాటే
చేతులు మారితే
ఎంత ఇబ్బంది!

---

పెళ్లి చేసి చూడు
ఒకప్పటి సవాల్.
పెళ్ళిచేసుకొని చూడు ఇప్పటి సవాల్.

---

ఎదుటి వాళ్లను 'ముంచినా' పుణ్యమే
పుష్కరాల్లో!.

అన్ని పార్టీలదీ
ఒకటే మేనిఫెస్టో:
జెండాపై కపిరాజు

ఎన్నికల బంధుత్వం
‘బావా’! ఎప్పుడు వచ్చితీవు’.

ఏడు కొండలు
భక్తులను ‘ఏలు’ కొండలు.

వింటే భారతం వినాలి,
తింటే ఎదుటివాళ్ళసొమ్ము తినాలి.

క్రికెటర్లది ‘బ్యాట్’ టేస్టు.

ప్రేమలో పడితే అంతా ‘పిల్ల గాలే!.

ప్రేమో రక్షతి రక్షితః.

వధువు తట్టుకోలేనిది
మొదటి రాత్రి పాలు ‘సుగర్‌లెస్’ అన్నమాట.

వలపులో ‘వల’ ఉంది జాగ్రత్త
తలపులో తల ఉంటే మంచిది.

పరాయిలో రాయి ఉంటుంది.. తప్పదు.

వడదే అదృష్టం!
ఎప్పుడూ దవడలోనే ఉంటుంది.

పోరి పోతే వీరుడు
పారిపోతే భీరుడు .

ధైర్యవంతుడు ‘గుండెలు తిరిగిన వీరుడు’.

తెగించిన నాయకుడు ఏమంటాడు?
‘రాళ్లు వేయండి
ఇల్లు కట్టుకుంటాను’ అని.

ద్రౌపది కోరుకున్నది ‘శ్రీ భీమరక్ష’.

జుట్టు లేనమ్మకు స‘వరం’.

అనర్హుడికి సత్కారం
‘దండ’గ అనుకుంటాయి పూలు.

ధైర్యవంతుడికి 'బోల్డు' చిట్కాలు.

---

మంచి ఆరోగ్యానికి ఫాస్ట్ 'ఫాస్ట్'.

---

సత్యహరిశ్చంద్రుడు వాడింది 'ట్రూత్‌పేస్టు'.

---

వస్తాదులు 'కండశాసనులు'.

---

కవిత్వమంతా 'స్వాతి'శయ చినుకులే.

---

ఖరీదైన ఫోనుంటే 'సెల్' బ్రిటీ.

---

గెలిచిన నాయకుడు 'జనా'ధన్.

---

డబ్బున్నవాడికి 'గోల్డు' గిల్లుకోవడమే పని.

---

పిల్లలకు కోపమొస్తే 'సుతా'యింపులే.

---

బ్రహ్మచర్యం 'వన్' డర్ ఫుల్.

---

'తాట వలిచేయడం' చర్మవైద్యులకే సాధ్యం.

---

'వెస్ట్' వైపు తిరిగి దండం పెట్టడం
ఇప్పటి విద్యావంతులకు అలవాటు.

హోరెత్తడం సముద్రుడికి 'అల'వాటు.

'బోరు' కొడితే నీళ్లబెడద తప్పుతుంది.

మొగుడు చేసేది 'హజ్ బండ చాకిరీ'.

'కంద'కు లేని బాధ
'ఆటవెలది'కి ఎందుకు?.

సరస్వతిని తెచ్చేది లక్ష్మి.
లక్ష్మిని తెచ్చేది సరస్వతి
లక్ష్మి, సరస్వతి ఎంత అన్యోన్యం!

మైండు అంటే 'మెయిన్' డు.

ఒట్టు ప్రకృతి ఓటు వికృతి.

రాజకీయ నాయకులు
'మైకు' వన్నె పులులు.

'పానీ' లేనిదే 'పానీ'యం లేదు.

సినీదర్శకుడివి అన్నీ 'కట్' దిట్టాలే.

---

భార్య భార్యే!
నిత్యం కళ్లముందు మెదులుతుంది.
అనుకూలవతి అయినాసరే
గయ్యాళి అయినా సరే!.

---

'జాయ్' ఉంటే కొట్టేది జై.

---

మగాడి పరిణామ సిద్ధాంతం
పెళ్ళికాకముందు పులి
పెళ్ళయ్యాక పిల్లి.

---

పగలు ఏంచేస్తే మాత్రం ఏం లాభం
క్రెడిట్ అంతా చంద్రుడిదే.
మొదటిరాత్రి అంటారు గానీ
మొదటి పగలు అనరే?.

---

పాపం! విస్తరాకు!
అవసరానికి వాడుకొని చెత్తలో పారేస్తారు.

---

మూడు అవసరం

1. కూడు 2. గూడు 3. తోడు.

కౌగిలిలో గిలి ఉండడం సహజం.

---

గొడవలు జరిగితే 'నాలుకలుకలు' తప్పవు.

---

ఒకప్పుడు వెస్ట్ అంటే వేస్టు
ఇప్పుడు వెస్ట్ అంటే మంచి టేస్టు.

---

మూడు రాత్రులు ఎందుకు?
'మూడు' (Mood) ఉంటుంది కాబట్టి.

---

తేలూ సింహంతో సమానమే
సింహంతో పాటు
దానికీ ఓ రాశి ఉంది.

---

వేశ్యలు కోరుకునేవి 'బావాదేవీలు'.

---

శివుడికీ నీళ్ల గురించే దిగులు
అందుకే గంగమ్మను నెత్తిన పెట్టుకున్నాడు.

---

అందరికీ గ్రాసం ఇచ్చేది 'మేత' మేటిక్స్.

---

మరచిపోవడమూ మై 'మరచిపోవడం' లో భాగమే.

వెల లేకపోతే వెలవెల.

'ఫ్యూర్'లో యావత్తూ ఉంటుంది.

'మంద' కోసం ముఖ్యమంటాడు నాయకుడు.

బ్రహ్మచారులు 'పరాన్న' జీవులు.

ప్రజాస్వామ్యం ప్రత్యేకత
ఎవణ్ణివాడే గెలిపించుకుంటాడు
ఎవణ్ణివాడే ఓడించుకుంటాడు.

యాత్రికులకు టూ 'రిస్టువాచి' అవసరం.

అర్ధాంగికి తిక్కరేగితే 'అనర్ధాంగి'.

మితిమీరిన తిండితినడం 'వాయి' లెన్స్

పశువులకు 'గొడ్డుమార్నింగ్' చెప్పాలి.

దుర్మార్గుడు తలచుకుంటే 'గన్' డమే.

ఉగ్రవాదులకు పుట్టినిల్లు 'తుపాకిస్తాన్'.

'రవి'ని కూడా ఇముడ్చుకునేది 'రవి' క.

డబ్బు కట్టక తప్పనివాడు 'పే' షంట్.

ప్రియుణ్ణి 'ప్రే' అంటుంది ప్రేయసి.

అమ్మవారు అఖి 'ల్యాండ్' ఈశ్వరి.

అడుగుజాడ గంగమ్మది
మొగుడినెత్తినెక్కిన
మొదటి మహిళ ఆమే.

పెళ్లికూడా దండోపాయమే
వధూవరులకు పరస్పరం 'దండ' ప్రయోగం తప్పదు కదా.

శ్లేషకావ్యం రాస్తే
'పన్'ట పండినట్టే.

'పాల'కులు కావాలి హంసలు.

భార్యాభర్తల కన్నా
పిల్లలు మిన్న
భార్యాభర్తలు విడాకులు తీసుకోగలరు
పిల్లలకు అసాధ్యం!.

దడి కట్టినా ఆగనిది సం'దడి'.

పెద్దలమాట
క్షవరం అయితేగానీ వివరం తెలీదు.

మొగుడ్'గుడ్' అయితే పెళ్ళాం అదృష్టం.

నేటి విలాసం రేపటి విలాపం.

పుర్రెకు పుట్టిన బుద్ధి
'పీడకల'తో గానీ పోదు.

కాశీకి పోయినవాడూ
కాటికి పోయిన వాడూ ఒకటే. ఇది పాతమాట.
ఈ రోజుల్లో అంతదూరం అవసరమా?.

గుడ్డుతింటే 'గుడ్డు' లక్.

శివుడికి విషం 'కంఠ'స్తం.

---

కనిపించినా, కనిపించకున్నా
వీరుడు వీరుడే
నలుడైనా, బృహన్నలుడైనా.

---

దేశద్రోహరచనలు కి 'రాత' కం.

---

భారతమాతకు
'వింధ్యా' మరలు

---

'కొట్టు' చప్పుడుగాకుండా వ్యాపారం కష్టం.

---

కార్తీకమాసంలో వనభోజనం
భువన విజయంలో కవన భోజనం.

---

శివరాత్రి మనకు తెలుసు
విష్ణురాత్రి, బ్రహ్మరాత్రి
ఎలా ఉంటాయో ఏమో?

---

పెళ్ళికి తోరణాలు,
తర్వాత రణాలు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sankaralu**

* * *